


రాజాం

# శిష్టకరణం

సమాచార పత్రిక

రాజాం, 2021 మే 20, గురువారం, సంపుటి 1 - సంచిక 17 - పేజీలు 4. వెల: ఉచితం ఎడిటర్ : ఉరిటి శశిభూషణ్




# సంఘం నీకో వందనం

## జాతీయ శిష్టకరణ సంఘం కార్యవర్గ చొరవతో

### రాజాం శిష్టకరణ సంఘం అమలు చేస్తున్న పథకాలను దేశ వ్యాప్తంగా ఉన్న సంఘాలు ఆచరణపై ఆలోచన

రాజాం : శ్రీకాకుళం జిల్లా రాజాం శిష్టకరణ సంఘం ద్వారా చేపడుతున్న సంక్షేమ పథకాలను దేశ వ్యాప్తంగా ఉన్న శిష్టకరణ సంఘాలు అమలు చేసే యోచనపై జాతీయ శిష్టకరణ సంఘం పావులు కదుపుతోంది. సంఘ సభ్యులకు ఉపయోగపడే పథకాలు అమలు చేయడంలో గల సాధ్యా సాధ్యాలను రాజాం సంఘం కార్యవర్గంతో ఇప్పటికే ఆరా తీసారు. దీనిపై దేశంలో ఉన్న అన్ని సంఘాల నాయకులతో చర్చించేందుకు రెండు రోజుల్లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో జాతీయ కార్యవర్గం అధ్యక్షులు, కార్యదర్శిలు హాజరు కానున్నారు. హైద్రాబాద్‌కు చెందిన శిష్టకరణ నాయకులు, ప్రముఖ జర్నలిస్ట్ శ్రీ నవీన్ గారు ఆధ్వర్యంలో జూమ్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో దేశంలో ఉన్న దాదాపు అన్ని శిష్టకరణ సంఘాల నాయకులు హాజరయ్యే విధంగా చర్యలు చేపడుతున్నారు. రాజాం సంఘం ద్వారా చేపడుతున్న పథకాలు, వాటి నిర్వహణ తదితర అంశాలను వివరించేందుకు రాజాం సంఘ నాయకులు విధిగా హాజరకావాలని నిర్వహకులు పిలుపునిచ్చారు. ఈమేరకు ఈ సమావేశంలో సంఘ అధ్యక్షులు శ్రీ ఉరిటి శశిభూషణరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ లోచర్ల గణపతి , సంఘ శాస్విత కన్వీనర్ శ్రీ పక్కి అప్పలదాస్, ఉపాధ్యక్షులు, అమృతకలశం కన్వీనర్ శ్రీ పక్కి నాగేంద్రరావు , పిఆర్ఓ శ్రీ ఎ పి శ్రీను తదితరులు హారు కానున్నారు.రాజాం సంఘం ద్వారా అమలు చేస్తున్న పథకాల నిర్వహణకు సభ్యుల సహకారం పూర్తి స్థాయిలో ఉండడంతో విజయవంతంగా నడుపుతున్నట్లు సంఘనాయకులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. సంఘానికి ఇంతటి ఘన కీర్తి రావడానికి సహకరిస్తున్న రాజాం సంఘ దాతలకు పూర్తి స్థాయిలో ధన్యవాదాలు వ్యక్తపరుస్తున్నారు. రాజాం సంఘానికి అనతి కాలంలోనే ఇంతటి పేరు రావడానికి అను నిత్యం కృషిచేస్తున్న సంఘ శాస్విత కన్వీనర్ శ్రీ పక్కి అప్పలదాస్ గారు, ఉపాధ్యక్షులు, అమృతకలశం కన్వీనర్ శ్రీ పక్కి నాగేంద్రరావు గారు, గౌరవ అధ్యక్షులు శ్రీ బలివాడ వెంకట సూర్యనారాయణ గారు , శ్రీ డి.ఆర్. కిషోర్ గార్లు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. అదే విధంగా సహాయ కారులుగా సంఘ అధ్యక్షులు శ్రీ ఉరిటి శశిభూషణరావు గారు, సంఘ కార్యదర్శి శ్రీ లోచర్ల గణపతి గారు, సంఘ సహాయ కార్యదర్శి శ్రీ వాడాడ రాజశేఖర్ గారు, శ్రీ డి.జి. ప్రసాద్ గారు, శ్రీ బలివాడ చంద్రమౌళి (బలివాడ శ్రీను) గారు, శ్రీ ఆర్‌సిహెచ్ జయదేవ్ గారు, శ్రీ కరకవలస కొండల రావు గారు, శ్రీ అల్లెన సత్యారావు గారు, శ్రీ పక్కి ప్రహ్లాదరావు గారు , పి.ఆర్.ఒ. శ్రీ అనంతపట్నాయకుని శ్రీను గారు, ఉపాద్యక్షులు శ్రీ ఉరిటి జగదీశ్వరరావు గారు, శ్రీ కల్లేపల్లి శ్రీనివాసరావు గారు, శ్రీ వాండ్రంగి నాగభూషణరావు గారు, యువజన విభాగ అధ్యక్షులు శ్రీ వప్పంగి నాగేంద్ర గారు, కార్యదర్శి పక్కి రమేష్ పట్నాయక్ గారు, కుప్పిలి రమేష్ గారు, కె. మధుసూధనరావు గారు, యు. రాజేష్ గారు , మహిళా విభాగ అధ్యక్షులు శ్రీమతి పక్కి హేమలత గారి సహకారంతో సంఘంద్వారా పథకాలు అమలు చేస్తున్నారు.

RAJAM SISTA KARANAM

**రాజాం సంఘం ద్వారా అమలు చేస్తున్న పథకాలు**

1) అమృతకలశం : ఆర్థికంగా వెనుకబడిన వారికి ప్రతీ నెలా బియ్యం తో పాటు నిత్యవరస సరకులు అందించే పథకం.

2) ఆడపడుచు పెళ్లి కానుక : ఆర్థికంగా వెనుకబడిన కుటుంబంలో ఆడపిల్లలకు పెళ్లి చేసే సమయంలో వారి వివాహానికి ఆర్థిక సాయం అందించే పథకం.

3) సరస్వతీ నమస్తుభ్యం : ఆర్థికంగా వెనుకబడిన కుటుంబంలో చవుకుంటున్న పిల్లలకు వారి విద్యా భివృద్ధికి ఆర్థికంగా చేయూతనందించే పథకం.

4) ఆరోగ్యమస్తు : ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల్లో ఆరోగ్య సమస్య ఎదురైతే వారికి ఆర్థికంగా చేయూతనందించే పథకం.

5) కరోనా సమస్యలో ఉన్న కుటుంబాలకు నిత్యవసర వస్తువులు , పౌష్టికాహార వస్తువులు అందించే చర్యలు.

6) సంక్రాంతి కానుక : సంక్రాంతి సమయంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల ఆడపడుచులకు చీరలు బహూకరణ పథకం.

7) ఉచిత కళ్యాణ వసతి : ఆర్థికంగా వెనుకబడిన శిష్టకరణాలు జరిపించుకునే వివాహాలు గాని, శుభ కార్యక్రమాలు గాని ఉచిత కళ్యాణ మండపం సమకూర్చడం.

7) నారాయణ సేవ : ఆర్థికంగా వెనుకబడిన కుటుంబంలో ఎవరైనా మరణిస్తే అంత్య క్రియల కు, ఖర్మ కాండలకు ఆర్థిక సాయం అందించే పథకం.

8) కరోనా సమస్యతో మరణించే వారికి సంఘం ఆధ్వర్యంలో అంత్య క్రియలు నిర్వహించే చర్యలు.

**ప్రతిపాదనలో ఉన్న పథకాలు**

1) సొసైటీ ఏర్పాటు

2) ఇళ్లులేని కుటుంబాలకు ఇళ్లు మంజూరు

3) వృద్ధాశ్రమం ఏర్పాటు.

4) అవసరమైన నిరుద్యోగులకు రూ. 10 లక్షలవరకు ప్రభుత్వ రుణాలు మంజూరు.

5) మరణించే శిష్టకరణాలకు అంతిమ సస్కారాలకు ఉచిత వైకుంఠ రథం ఏర్పాటు



## రాజాం శిష్టకరణ కుటుంబసభ్యులకు విజ్ఞప్తి



**మీరు సమస్యల్లో ఉన్నారా ! మీకు ఎవరూ అందుబాటులో లేరా ! మీకు ఎటువంటి భయం లేదు. అధైర్యం పడవలసిన పని లేదు. ఒక్క ఫోన్ కొట్టండి చాలు. మీ ముందు క్షణాల్లో వాలిపోయే సంఘం మీకుంది. మీకు ఎటువంటి ఆరోగ్య సమస్యగాని, ఇతర సమస్యలు గాని ఉంటే ఈ సంఘం మీకు పూర్తి బరోసా, పూర్తి రక్షణ. అర్థరాత్రి అయినా మీరు ఎక్కడున్నా మీ ముందుకు వాలిపోయి సహకారం అందించేందుకు ఈ సంఘం సిద్ధం. దయచేసి ఒక్క ఫోన్ చేయండి చాలు......సదా మీ సేవలో**

ఫోన్ నెంబర్లు

8341666607
9533278082
6281298741
9494267925
9494589726
8332842912

రాజాం ప్రాంతీయ శిష్టకరణ సంక్షేమ సంఘం